పాలిటెక్నిక్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కోటగిరి, ఆగస్టు3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్‌ల కోసం 10వ తరగతి పాసై ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ తెలిపారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో 20సీట్లు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో 48సీట్లు ఉన్నాయని ఆయన తెలిపారు. సోమవారం నుంచి కళాశాలలో దరఖాస్తులను స్వీకరిస్తామని ఆసక్తి గల విద్యార్థులు కళాశాలలో సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు 8332919395, 9948264254 నెంబర్‌లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క, చిత్రంలో ఎమ్మెల్యే పోచారం

ఆర్థిక స్వావలంబన దిశగా

మహిళలు ముందుకు సాగాలి

- కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క
- సమీకృత మండల కార్యాలయాల భవన సముదాయాలను ప్రారంభించిన మంత్రి

మోస్రా, ఆగస్టు3 (ఆంధ్రజ్యోతి): మహిళల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు ముందుకు సాగాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం మహిళల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం మహిళల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. మోస్రా, చందూర్ మండల కేంద్రాలలో నూతనంగా నిర్మించిన సమీకృత మండల కార్యాలయాల భవన సముదాయాలను సీతక్క ఆదివారం ప్రారంభించారు. అదే విధంగా మోస్రాలో జనరల్ ఫంక్షన్ హాల్, చందూర్‌లో నూతన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తదితరులతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డుల మంజూరీ పత్రాలు, స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని బ్యాంకు లింకేజీ రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళల శ్రేయస్సును కాంక్షించే ప్రభుత్వం అని అన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించడమే కాకుండా ప్రస్తుతం వారిని ఆర్టీసీ అద్దె బస్సులకు యజమానులు చేస్తోందని అన్నారు. పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, స్కూల్ యూనిఫామ్‌ల స్టిచింగ్,

మిగతా 8వ పేజీలో...

బాన్సువాడ కాంగ్రెస్‌లో

భగ్గుమన్న విభేదాలు

- ఇన్‌చార్జి మంత్రి సమక్షంలోనే పోచారం, ఏనుగు వర్గీయుల తోపులాట

8

పదేళ్లుగా పనిచేస్తున్నా

పట్టించుకోవడం లేదు

- మంత్రి సీతక్కతో ఆవేదన వ్యక్తం చేసిన పార్టీ కార్యకర్తలు

- పార్టీ కార్యకర్తలను గెలిపించుకునే బాధ్యత స్థానిక నాయకులదే
- సీనియర్ నేతలకు పదవుల విషయంలో రాజీపడేది లేదు
- బీఆర్ఎస్‌కు రాష్ట్రంలో మనుగడ లేదు
- దేవుళ్ల పేరు చెప్పి బీజేపీ ఓట్లు అడుగుతోంది
- ఉమ్మడి జిల్లా కార్యకర్తల సమావేశంలో టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్
- జిల్లాలో ముగిసిన జనహిత పాదయాత్ర
- హాజరైన జిల్లా ముఖ్య నేతలు


• మాట్లాడుతున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

ప్రజాభిప్రాయం మేరకే..

'స్థానిక' ఎన్నికల్లో టికెట్లు

నిజామాబాద్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వే నిర్వహించి ప్రజాభిప్రాయం మేరకే టికెట్లు ఇస్తామని, కార్యకర్తల కృషి వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని వారిని కాపాడుకునే బాధ్యత తమపై ఉందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ ఎక్స్‌రోడ్ వద్ద గల ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, మాజీ మంత్రులు సుదర్శన్ రెడ్డి, జీవన్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. పార్టీని అనేక ఏళ్లుగా అంటిపెట్టుకొని ఉన్న నేతలకు పదవుల విషయంలో రాజీపడేది లేదని అన్నారు. పార్టీలో కొత్త, పాత కలయిక ఉండాలని పీసీసీ కార్యవర్గంలోనూ 15 శాతం కొత్త వాళ్లకు అవకాశం ఇచ్చామన్నారు. జిల్లాకు ఇచ్చిన హామీ మేరకు ఇంజనీరింగ్ కళాశాల తీసుకొచ్చామని త్వరలోనే వ్యవసాయ కళాశాల తీసుకొస్తామన్నారు. నిజాంషుగర్ ఫ్యాక్టరీ గురించి సమాలోచనలు జరుపుతున్నామని చెరకు పంట వేసేందుకు రైతులు ముందుకురాని పక్షంలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. మెడికల్ కళాశాల, తెలంగాణ యూనివర్సిటీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చినవేనన్నారు. జిల్లా ఆసుపత్రికి కార్డియాలజీ సెంటర్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. బీసీ డిక్లరేషన్‌పై కామారెడ్డిలో కాంగ్రెస్ సమావేశం నిర్వహించి 42 శాతం రిజర్వేషన్ల కోసం తాము సమాలోచనలు చేసి అసెంబ్లీలో ఆమోదం తెలిపితే ఎమ్మెల్సీ కవిత సంబరాలు చేసుకోవడం ఏమిటో అర్థం కాలేదన్నారు. సీఎం, బీసీ మంత్రులు, నాయకులంతా 42 శాతం రిజర్వేషన్ల కోసం సమాలోచనలు జరిపేటప్పుడు కవిత జైల్లోఉందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మహిళ మంత్రులు లేక పోతే అడగని కవిత ఇప్పుడు బీసీల గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ఉండదని తెలంగాణలో ఆ పార్టీకి మనుగడ లేదని అన్నారు.

మిగతా 8వ పేజీలో...

పాదయాత్రతో ప్రజల కష్టాలు తెలుస్తాయి..

రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్



పాదయాత్ర వల్ల ప్రజల కష్టాలు తెలుస్తాయని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. దేశ స్వాతంత్ర్యోద్యమం కోసం గాంధీజీ పాదయాత్ర చేశారని వినోబావే కూడా పాదయాత్ర చేశారని అన్నారు. 21వ శతాబ్ధంలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు యువనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రతో మళ్లీ దేశంలో పాదయాత్రలకు జీవం పోశారని అన్నారు. కులగణనలో దేశానికి తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలిచిందన్నారు. ఎన్నో ఏళ్లుగా వెనుకబడిన వర్గాలకు మంచి చేయాలనే ఉద్దేశ్యంతో సీఎం రేవంత్‌రెడ్డి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు ముందుకు వచ్చారని అన్నారు. ఒకవైపు కాంగ్రెస్ దేశాన్ని ఐక్యత చేసేందుకు పనిచేస్తుంటే బీజేపీ మాత్రం విభజించేందుకు ప్రయత్నిస్తుందన్నారు.

ఫొటోలకు ఫోజులు ఇవ్వకుండా

శ్రమదానం చేయాలి

- రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్
- ఆలూర్‌లో కాంగ్రెస్ నాయకుల శ్రమదానం



7

బాధిత గల్ఫ్ కార్మికుల కుటుంబ సభ్యులతో

కాంగ్రెస్ సహపంక్తి భోజనం

- గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వ కృషిని మర్చిపోలేము : గల్ఫ్ కార్మికులు



ముగిసిన తీజ్ ఉత్సవాలు

- రోజుకొక ప్రత్యేకతతో వేడుకలను నిర్వహించిన బంజారా మహిళలు

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ఏటా శ్రావణంలో గోర్ బంజారా యువతులు జరుపుకొనే తీజ్ వేడుకలు ముగిశాయి. తొమ్మిది రోజులుగా జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో గోర్ బంజారా తీజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేడుకలు ఆదివారంతో ముగిశాయి. రోజుకొక ప్రత్యేకతతో మహిళలు వేడుకలను నిర్వహించారు. చివరి రోజున సంప్రదాయ దుస్తులను ధరించి మహిళలు తలపైన మొలకెత్తిన విత్తన బుట్టలను నెత్తిన పెట్టుకొని నృత్యాలు చేస్తూ అమ్మవారిని ఆరాధించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, మంచి భర్త రావాలని వేడుకుంటూ యువతులు పూజించారు. అంతకుముందు పాత కలెక్టరేట్ మైదానం నుంచి వినాయక్‌నగర్‌లోగల సేవాలాల్ మహరాజ్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్, టీచర్స్, పోలీసు, రైల్వే, ఎలక్ట్రిసిటీ అసోసియేషన్ సభ్యులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


నగరంలో తీజ్ వేడుకల్లో పాల్గొన్న బంజారా యువతులు

నేడు విద్యుత్ శాఖ రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్

సుభాష్‌నగర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి విద్యుత్ శాఖ హాకీ టోర్నమెంట్ సోమవారం నుంచి నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రాపెల్లి రవీందర్ తెలిపారు. నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఉదయం 10గంటలకు పోలీస్ కమీషనర్ సాయిచైతన్య పోటీలను ప్రారంభిస్తారని తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితులుగా కామారెడ్డి ఎస్పీ శ్రావణ్‌కుమార్, పీవీరావు, రాష్ట్ర స్పోర్ట్స్ ఆఫీసర్ జగన్నాథ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని డివిజన్ ఇంజనీర్లు, అకౌంట్ ఆఫీసర్లు హాజరవుతారని తెలిపారు. జిల్లా విద్యుత్ ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరుకావాలని స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యులు గోపి తెలిపారు


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

జనహిత యాత్ర కాదు

జనరహిత యాత్ర

- జనం లేక మీనాక్షి పాదయాత్ర వెలవెలబోతోంది
- రాష్ట్రంలో ఓ రాజ్యాంగేతర శక్తిగా మారిన మీనాక్షి నటరాజన్
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై పచ్చి అబద్ధాలు చెబుతున్న మహేష్‌కుమార్‌గౌడ్
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి

నిజామాబాద్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ శనివారం ఆర్మూర్‌లో నిర్వహించిన పాదయాత్ర జనహిత పాదయాత్ర కాదని జనరహిత పాదయాత్ర అని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం హైదరాబాద్ తెలంగాణ భవనంలో ఆయన మాట్లాడారు. జనం లేక మీనాక్షి పర్యటన వెలవెలబోయిందన్నారు. మీనాక్షి నటరాజన్ తెలంగాణలో ఓ రాజ్యాంగేతర శక్తిగా మారారని విమర్శించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై పచ్చి అబద్ధాలు చెబుతూ కేసీఆర్, కేటీఆర్‌పై విషం కక్కుతున్నారని జీవన్‌రెడ్డి అన్నారు.


• పోతంగల్‌లో వ్యాపారం లేక వెలవెలబోతున్న దుకాణం

- జిల్లాలో తగ్గిన సన్నబియ్యం ధరలు
- రేషన్ సన్న బియ్యంతో పడిపోయిన అమ్మకాలు
- బహిరంగ మార్కెట్‌లో తగ్గిన కొనుగోళ్లు
- మధ్య తరగతికి ఊరట

బిజినెస్ ఢమాల్!

కోటగిరి, ఆగస్టు3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సన్న బియ్యం వ్యాపారం ఒక్కసారిగా పడిపోయింది. ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు సన్నబియ్యం సరఫరా చేస్తుండడంతో బహిరంగ మార్కెట్‌లో సన్నబియ్యం కొనుగోళ్లు తగ్గిపోయాయి. రేషన్ కార్డుదారులకు మూడు నెలలకు సరిపడా సన్న బియ్యం సరఫరా చేయడంతో బహిరంగ మార్కెట్‌లో వివిధ రకాల సన్నబియ్యం ధరలు క్రమంగా తగ్గుముఖం పట్టాయి. జూన్ నెల నుంచి పడిపోతున్న ధరలు ఆగస్టు ప్రారంభం నాటికి సుమారు వెయ్యి రూపాయల వరకు తగ్గాయి. మధ్య తరగతి ప్రజలకు రేషన్ కార్డు లేని వారికి కూడా ప్రస్తుతం సన్నబియ్యం ధరలు కొంత మేర అందుబాటులోకి వచ్చాయి.

ఒకే సారి మూడు నెలల బియ్యం..

జిల్లాలో లక్షలాది రేషన్ కార్డులు ఉన్నాయి. గత రెండు నెలల క్రితం ప్రభుత్వం మూడు నెలలకు సరిపడా బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేసింది. దీని వల్ల చాలా కుటుంబాలకు సన్నబియ్యాన్ని అందుకున్నారు.

ఇతర రాష్ట్రాల్లోనూ తగ్గిన గిరాకీ..

తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో కూడా సన్న బియ్యానికి గిరాకీ తగ్గిపోవడంతో ధరలు పడిపోయాయి. సరఫరాకు బిల్లులు రాక రేషన్ షాపుల్లో భారీగా నిల్వలు ఉండడంతో మరింతగా తగ్గుదల చోటు చేసుకుంది. ప్రజా పంపిణీ ద్వారా ఇచ్చే బియ్యంతో 20నుంచి 30శాతం వరకు నూకలు ఉండడానికి అనుమతించిన అంగన్‌వాడీ కేంద్రాలకు మాత్రం కేవలం 10శాతమే అనుమతించారు. ఈ నేపథ్యంలో బహిరంగ మార్కెట్‌లో వ్యాపారులు వందశాతం నాణ్యమైన బియ్యాన్ని విక్రయించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

పడిపోయిన కొనుగోళ్లు

రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీతో బహిరంగ మార్కెట్‌లో బియ్యం కొనుగోళ్లు పడిపోయాయి. మరోవైపు పేదలు సన్న బియ్యం బహిరంగ మార్కెట్‌లో విక్రయించకుండా వాటినే వినియోగిస్తుండడం కొనుగోళ్లపై ప్రభావం చూపింది.

మార్కెట్‌లో బియ్యం ధరల వివరాలు

రెండు నెల క్రితం జైశ్రీరాం సన్న బియ్యం క్వింటాలుకు 6వేల రూపాయలు పలకగా ప్రస్తుతం 5400 రూపాయలకే తగ్గింది. బీపీటీ 4800నుంచి 4వేల రూపాలయకు పడిపోయింది. హెచ్ఎంటీ రూ.5వేల నుంచి 4400లకే సన్న బియ్యం లభిస్తోంది. మిగిలిన రకాల బియ్యంలోనూ ధరల తగ్గుదల మధ్య తరగతి ప్రజలకు ఊరటనిచ్చినట్లయింది.

మిగతా 8వ పేజీలో...

రోజుకు అరక్వింటా మాత్రమే విక్రయిస్తున్నాం..



: రహీం, షాపు యాజమాని, పొతంగల్

ప్రభుత్వం మూడు నెలల ఉచిత బియ్యం ఇవ్వడంతో బియ్యం వ్యాపారం కష్టంగా మారింది. రోజుకు మూడు నుంచి నాలుగు క్వింటాళ్ల బియ్యం విక్రయించే పరిస్థితి గతంలో ఉండేది. గత రెండు నెలల నుంచి రోజుకు పావు క్వింటా నుంచి అరక్వింటా మాత్రమే విక్రయాలు సాగుతున్నాయి. వ్యాపారం తగ్గడంతో భారంగా మారింది.

స్నేహం.. విలువైనది

- ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ


ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): స్నేహం అనేది మానవ జీవితంలో అత్యంత విలువైన సంబంధం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మగుట్ట మున్నూరుకాపు సంఘం ప్రాంగణంలో కలం స్నేహం అసోసియేషన్ ఏర్పాటు చేసిన సంగీత సాహిత్య కవుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలం ద్వారా స్నేహం పెంచుకుంటూ భావాల పరస్పర మార్పిడికి వేదిక కల్పిస్తున్న కలం స్నేహం అసోసియేషన్ వంటి సంస్థలు ప్రశంసనీయమన్నారు. సమాజాన్ని చైతన్యం చేయడంలో కవులు, కళాకారులు ప్రముఖ పాత్ర పోషిస్తారని కలలు, మానసిక వికాసానికి తోడ్పడుతాయని అన్నారు. మహిళా సాధికారతలో భాగంగా ఎందరో కవులను తీర్చిదిద్దుతున్న జాతీయ కలం స్నేహం అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీమాన్ గోపాల్ ఆచార్య, ఉపాధ్యక్షుడు హరిప్రియను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు, సాహితీవేత్తలు తమ కవితలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. యువ కళాకారులు నిర్వహించిన సంగీత ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి పలువురు సాహిత్య సంగీత ప్రియులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

క్లాస్-4 ఉద్యోగికి

అధికారుల వేధింపులు

- కలెక్టర్, ఉద్యోగ సంఘాల నాయకులకు ఫిర్యాదు
- రేపు విచారించనున్న మహిళా కమిషన్

నిజామాబాద్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లా బీసీ సంక్షేమ శాఖలో అధికారుల వేధింపులు ఇప్పుడు జిల్లా ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది. జిల్లా బీసీ సంక్షేమ శాఖలో క్లాస్-4 ఉద్యోగిగా పనిచేస్తున్న ఓ మహిళా ఉద్యోగిని ఆ శాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ డెవల్మెంట్ అధికారి వేధింపులు ఏకంగా మహిళా కమిషన్ వరకు వెళ్లినట్లు తెలుస్తోంది. క్లాస్-4 ఉద్యోగిగా ఉన్న ఒంటరి మహిళను తనకు అనుకూలంగా లేని కారణంతో వేధింపులకు దిగడంతో బాధితురాలు కలెక్టర్‌తో పాటు ఉద్యోగ సంఘాలను ఆశ్రయించినట్లు సమాచారం. అటెండర్‌గా ఉన్న సదరు మహిళా ఉద్యోగికి 2020లో హెడ్ డబ్ల్యూవోగా పదోన్నతి రాగా డిచ్‌పల్లి బీసీ బాలికల హాస్టల్ ఇన్‌చార్జిగా బాధ్యతలు ఇచ్చారు. ఇటీవల కొత్త హెచ్‌డబ్ల్యూవోలు రాగా సదరు ఉద్యోగిని బీఈడీ పూర్తికానందున రివర్షన్ కింద తిరిగి జిల్లా కార్యాలయంలో అటెండర్‌గా నియమించాల్సి ఉండగా సదరు అధికారి ఆమెను స్వీపర్‌గా బాధ్యతలు చేపట్టాలని ఒత్తిడి చేస్తుండటం గమనార్హం. జూన్ 12న నూతన హెచ్‌డబ్ల్యూవోకు సదరు క్లాస్-4 ఉద్యోగిని బాధ్యతలు అప్పగించి ఆ తర్వాత 13వ తేదీ సైతం చార్జి ఇచ్చేందుకు హాస్టల్‌కు వచ్చినప్పటికీ మూడు రోజుల పాటు సీఎల్‌లు వేసినట్లు తెలుస్తోంది. ఈ విషయమై సదరు ఉద్యోగిని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారి తీరులో మార్పు రాలేదు. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో నీ స్థాయి ఎంత అని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఈ విషయమై సదరు ఉద్యోగి

మిగతా 8వ పేజీలో...

బీసీ రిజర్వేషన్ పోరాటాన్ని విజయవంతం చేయాలి

» టీజీ ఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్


ఈరవత్రి అనిల్

భీమ్‌గల్,ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 5, 6, 7 తేదీ లలో ఢిల్లీలో 42శాతం బీసీ రిజర్వేషన్ పై చేపట్టే సీఎం చలో ఢిల్లీ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని టీజీఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా ఆగస్టు 6 జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వే షన్లపై పెద్ద ఎత్తున ధర్నాకార్యక్రమాన్ని చేపట్టనున్నామన్నారు. ఈ ధర్నాకార్యక్రమానికి రైలు సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఈరైలు ఆగస్టు 4నచర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి బయలుదేరి ఆగస్టు 7న తిరిగి చేరుకుంటుందని తెలిపారు. కనుక డిసీసీ అధ్యక్షుడు తమ ప్రాంతం నుంచి 25 మంది ప్రధాన నాయకులను తర లించి ధర్నా కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఈరవత్రి అనిల్ కోరారు.

సైక్లింగ్‌తో ఆరోగ్యం


బోధన్‌లో పోస్టల్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ దృశ్యం

బోధన్,ఆగస్టు3(ఆంధ్రజ్యోతి): ఫిట్‌నెస్‌కి డోస్, ఆదాగంట రోజ్ అని ప్రతి రోజు ఆరోగ్యం కోసం అరగంట కేటాయిస్తే చాలని పోస్టల్ సబ్‌డివిజన్ ఇన్స్‌స్పెక్టర్ జాదవ్ ప్రకాష్ అన్నారు.ఆదివారం సండేఆన్ సైకిల్ అనే కార్యక్రమాన్ని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు బోధన్‌లో పోస్టల్ సిబ్బందితో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, యువత ఫిట్‌నెస్ ఊబకాయ ఆరోగ్య సమస్యలు నివారించడానికి ప్రతిరోజు అరగంట సైకిల్ నడపాలని పేర్కొన్నారు. ఫిట్‌నెస్‌కి డోస్‌ఆదా గంటరోజ్ అని నినాదాలు చేశారు. ప్రతీ రోజు ఒక అరగంట పాటు సైకిల్ నడపాలని, ప్రజల్లో చైతన్యం పెంపొందించడానికి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ పోస్ట మాస్టర్ హయాజ్, రూపేష్, సూర్యకాంత్, పోస్ట్‌మెన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి

ఆర్మూర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): క్రీడల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను హ్యాండ్ బాల్ జిల్లా జట్టుకు ఎంపిక చేసి వారికి శిక్షణ శిబిరాలను నిర్వహించి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని రాష్ట్ర హ్యాండ్‌బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్‌కుమార్ అన్నారు.ఆదివారం ఆర్మూర్‌లోని నటరాజ్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్షుడు గంగామోహన్ చక్రు అధ్యక్షతన సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పింజ సురేందర్, గట్టడి రాజేశ్వర్, విద్యాసాగర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

ఆర్థిక ఇబ్బందులతో ఒకరి మృతి

తాడ్వాయి, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): దేమికలాన్ గ్రామానికి చెందిన పరువయ్య (71) ఆర్థిక ఇబ్బందులతో శనివారం మృతి చెందినట్లు ఎస్సై మురళి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని దేవికలాన్ గ్రామానికి చెందిన పరువయ్య వివిధ కారణాల వలన ఇంటిలోని దూలానికి ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. తన భార్య వివిధ కారణాల వలన ఆసుపత్రిలో చూపించడానికి ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకున్ననట్లు పోలీసులు తెలిపారు. సంఘవ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆర్టీసీ బస్సు, ట్రాక్టర్ ఢీ


ప్రమాదానికి గురైన బస్సు

కామారెడ్డిరూరల్,ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): మండలం గర్గుల్ గ్రామశివారులో ఆదివారం ఆర్టీసీబస్సు, ట్రాక్టర్ ఢీకొనడంతో పలువురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... కామారెడ్డి నుంచి అన్నారం గ్రామానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు గర్గుల్ గ్రామం వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో బస్సు ముందుభాగం స్వల్పంగా ధ్వంసమైంది. బస్సులోని పలువురికి స్వల్పగాయాలుకాగా కామారెడ్డి జీజీహెచ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

చోరీ ఘటనలో కేసు నమోదు


సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

ఎల్లారెడ్డి రూరల్, ఆగష్టు 3(ఆంధ్రజ్యోతి): తాళం వేసిన ఇంటి తాళాలు పగులగొట్టి బంగారం దోచుకెళ్లిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఆదివారం ఎల్లారెడ్డి ఎస్సై మహేష్ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి మండల పరిధిలోని మాచాపూర్(పెద్దారె డ్డి) గ్రామానికి చెందిన భైరం జైకోబ్ ఇటీవల అంకుల్‌క్యాంప్‌కు బంధువుల ఇంటి దగ్గర నివాసం ఉంటున్న తన కుమారుడికి ఆరోగ్యం బాగాలేకపోవడంతో వారంరోజుల క్రితం జైకోబ్, అతని భార్య ఇంటికి తాళం వేసి కుమారుడిని చూడటానికి వెళ్లి వారంరోజుల నుండే అక్కడే ఉన్నారు. ఈ క్రమంలో ఉదయం అతడి ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయని, అతడి తమ్ముడు శ్రీనివాస్ అన్నకు సమాచారం అందివ్వగా తన కుటుంబసభ్యులతో వచ్చి బీరువా తాళాలు పగులగొట్టబడి ఉందని, అరతులం ఉంగరం కనిపించకపోవడంతో ఎల్లారెడ్డి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వీరశైవ ధర్మం.. శివానుభూతికి మార్గదర్శి

● కాశీపీఠాధిపతి జ్ఞాన గురువు చంద్రశేఖర శివాచార్య స్వామి


ప్రవచనాలు చేస్తున్న స్వామిజీ

బోధన్,ఆగస్టు3(ఆంధ్రజ్యోతి): భారత సనాతన ఆధ్యాత్మిక దార్శనికతలో వీరశైవ ధర్మం తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పచుకుందని శివత్వాన్ని కేంద్ర బిందువుగా చేసుకుని మానవ జీవితం నుంచి ముక్తికి దారి తీసే ఈ ధర్మం ఆచార ధర్మమే కాకుండా జీవన తత్వంగా విస్తరిస్తుందని కాశీపీఠాధిపతి జ్ఞాన గురువు చంద్రశేఖర శివాచార్య స్వామిజీ అన్నారు. ఆదివారం బోదన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో శ్రావణ మాసం పూజ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో కాశీపీఠాధిపతి జ్ఞాన గురువు చంద్రశేఖర శివాచార్య స్వామిజీ ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులకు ప్రవచనలు చేశారు. బోధన్ ఎంతో విశిష్టత చరిత్ర కలిగిన భాగ్య నగరం అని ఆధ్యాత్మికంగా ఎంతో గొప్ప వైభవం ఉన్న ప్రాంతమని పేర్కొన్నారు. త్రేతాయుగంలో పరశు రాముడు ఇక్కడే తపస్సు చేసి చక్రేశ్వరుడిగా పిలవబడుతున్న శివలింగాన్ని బోధన్‌లో ప్రతిష్ఠించాడని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వీరశైవ ధర్మం ప్రకారం లోక కల్యాణార్థం వీరశైవ లింగాయత్, జంగం సమాజ్ ఆధ్వర్యంలో శ్రావణ మాస సంచార తపోనిష్ఠన ఆధ్మాతిక కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. దేశంలో పంచ శైవ పీఠాలలో కాశీ మహ పీఠం సర్వ శ్రేష్ఠమైందన్నారు. వీరశైవ ధర్మం ప్రచారం లోక కల్యాణార్థం అని కొనియాడారు. ధర్మ బుద్ద జీవనంతోనే సర్వ దుఃఖాలు దూరం అవుతాయన్నారు. వీరశైవులు వ్యక్తిగతంగా ఇష్టలింగాధారణ ద్వారా శివతత్వాన్ని తమ హృదయంలో తీసుకుంటారన్నారు. నిత్యం లింగార్చన, భస్మధారణ వంటి ఆచారాలు కూడా సత్వికంగా శరీరమే మందిరం శివుడే ఆంతరాత్మ అన్న భావనను కల్పిస్తాయన్నారు. ఆదునికత పెరిగిన కొద్ది వేద అధ్యయనం సాధ్యపడని పరిస్థితుల్లో రుషులు వేద సారాన్ని నమక, చమక వంటి శైవ సూత్రాల్లో నిక్షిప్తం చేశారన్నారు. ఇది సాధ్యం కానప్పుడు ఓం నమః శివాయ అనే శివ పంచాక్షరి మంత్రం జపించాలని అన్నారు. శివ ధ్యాయక్షర నామస్మరణనే ముక్తికి మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర రావు దేశాయ్, సోమశేఖర్, రాజేంద్ర వడియార్, శ్యామ్‌రావ్,లక్ష్మణరావ్‌పటేల్ భీంరావ్, శివకుమార్ అప్ప, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలి

» బోధన్ వీడీసీ అధ్యక్షుడు గంగాధర్‌రావు పట్వారీ, బీజేపీ నేత వడ్డీ మోహన్‌రెడ్డి


అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పలువురు నాయకులు

బోధన్,ఆగస్టు3(ఆంధ్రజ్యోతి):అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరుఆరోగ్యంగా ఉండాలని బోధన్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్‌రావు పట్వారీ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డిలు అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని బురుడు గల్లీలో గట్టు మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో హజరయ్యారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డిలతో పాటు అసెంబ్లీ కన్వీనర్ కూరెళ్లశ్రీధర్, పట్టణ అధ్యక్షులు పసులోటి గోపికిషన్,మండల అధ్యక్షులు సిర్పసుదర్శన్,గౌతం,పడాలశ్రీనివాస్, రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చందూర్ పాఠశాల తరగతి గదుల ప్రారంభం


పాఠశాల గదులను ప్రారంభిస్తున్న కలెక్టర్,సబ్‌కలెక్టర్

మోస్రా,ఆగస్టు3(ఆంధ్రజ్యోతి): చందూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మండల విద్యా అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ వికాస్ మహతోలకు పూల బొకే ఇచ్చి స్వాగతం పలికారు. ప్రారంభోత్సవం అనంతరం శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటా బీజేపీ విస్తృత స్థాయి ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

రుద్రూరు,ఆగస్టు3(ఆంధ్రజ్యోతి): రుద్రూర్ మండలంలో ఆదివారం బీజేపీ నాయకులు ఇంటింటా విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా బూత్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో బీజేపీనాయకులు ఇంటింటా విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికార్యక్రమాల గురించివివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ పటేల్, జిల్లా ఉపాధ్యక్షులు దొరబాబు, జిల్లా కౌన్సిల్ మెంబర్ శివ ప్రసాద్, సున్నం సాయిలు, ప్రశాంత్ గౌడ్,రుద్రూరు మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ, మండల కోశాధికారి కటిక రామ్‌రాజ్, ప్రధాన కార్యదర్శి గజేందర్, ఉపాధ్యక్షులు రేపల్లె సాయి ప్రసాద్, బేగరి వినోద్ కుమార్, సతీష్ పవర్,జీలకర్ర విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ పద్మశాలీ సంఘ నాయకులకు సన్మానం


అధ్యక్ష కార్యదర్శులను సన్మానించిన దృశ్యం

ఆర్మూర్ టౌన్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నాగలింగేశ్వర్ ఆలయంలో ఇటీవల నియామకమైన పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శి, కోశాధికారులను ఘనంగా సన్మానించారు. పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మోహన్‌దాస్, ప్రధాన కార్యదర్శి రమకాంత్, కోశాధికారి భాస్కర్‌లను నాగలింగేశ్వర్ ఆలయ కమిటీ ప్రతినిధులు పట్టుశాలువతో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కలిగోట గంగాధర్, సత్య శ్రీనివాస్, అంబిక బాస రమేష్, కావేరి నర్సయ్య,బాలోజీ,రాకోసీ రమేష్, నారాయణ,అజయ్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

ఎన్నికల్లో అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

» బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ జడ్పీటీసీ చైర్మన్

మాక్లూర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి. రాష్ట్రంలో త్వరలో జరుగనున్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారాకరామారావు సూచించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను మాజీ జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత విషయాలపై చర్చించారు. కేటీఆర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు ఐక్యమత్యంగా ఉండి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు వివరిస్తు బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు అందరు కృషి చేయాలని ఆయన కోరినట్లు తెలిపారు. విఠల్‌రావుతో పాటు మాజీ జడ్పీటీసీ సభ్యులు బాజీరెడ్డి జగన్,తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం వజ్రాయుధంలాంటిది

» సమాచారా హక్కు చట్టం జిల్లా కన్వీనర్



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఆర్మూర్ టౌన్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): వజ్రాయుధంలాటిదని సమాచారా హక్కు చట్టం జిల్లా కన్వీనర్, న్యాయవాది గట్టడి ఆనంద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థినిలకు ఆయన అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుంచే ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని గ్రామ పంచాయితీ మొదలుకుని పార్లమెంట్ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో తమకు కావాల్సిన సమాచారాన్ని పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ సబాన బేగం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ ఒకరి దుర్మరణం

ఇందల్వాయి, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): రెండు బైకులు ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన ఇందల్వాయి మండలం గన్నారం వద్ద చోటుచేసుకుంది. ఎస్సై సందీప్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఎత్తుతండాకు చెందిన లాల్‌సింగ్, హర్యాలు బైక్‌పై గన్నారం వద్ద రోడ్డు దాటుతుండగా అదే సమయంలో వెనుక నుంచి అతివేగంగా వచ్చిన పల్సర్ బైక్ ఢీకొట్టింది. ప్రమాదంలో హర్యా (55) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి లాల్‌సింగ్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం స్థానికులు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

జిల్లా అథ్లెటిక్స్‌లో సత్తాచాటిన విద్యార్థులు


అభినందిస్తున్న ప్రిన్సిపాల్ హర్షియా నజామ్

రెంజల్,ఆగస్టు3(ఆంధ్రజ్యోతి): జిల్లా అథ్లెటిక్స్ క్రీడాపోటీలలో రెంజల్ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల విద్యార్థినులు సత్తా చాటారు. ఇటీవల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ క్రీడాపోటీలు నిర్వహించారు. అండర్-18 విభాగంలో షాట్‌పుట్, లాంగ్ జంప్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. లాంగ్‌జంప్‌లో మరో విద్యార్థి కాంస్య పతాకాన్ని చేజిక్కించుకున్నారు. అండర్-18విభాగంలో ఓవరాల్ చాంపియన్ షిప్ కైవసం చేసుకుని ఔరా అనిపించారు. రాష్ట్ర అథ్లెటిక్స్ క్రీడా పోటీలకు ఇద్దరు విద్యార్థినిలు ఎంపిక అయినట్లు ఫిజికల్ డైరెక్టర్ భాగ్యశ్రీ, పీఈటీ శ్యామల తెలిపారు. క్రీడా పోటీలలో సత్తా చాటిన విద్యార్థినిలను ఆదివారం పాఠశాల ప్రిన్సిపాల్ హర్షియా నజామ్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది అభినందించి మెమోంటోలను అందజేశారు.

శ్రమదానం నిర్వహిస్తున్న సేవాసంస్థ సభ్యులు

ఆర్మూర్,ఆగస్టు3(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని చెవిటి మూగ ఆశ్రమం పాఠశాలలో ఆదివారం మహిత్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వ హిం చారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో, పరిసరా ప్రాంతాల్లో పెరిగిన చెత్త చెదారం,ముళ్ల పొదలను, పిచ్చిమొక్కలను తొలగించారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్, సభ్యులు రాజ్‌కుమార్; గణేష్, మధుసూదన్; సుంకె నిశాంత్, జాహీర్, కృషి వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

వెల్నెస్ సెంటర్‌కు రూ.30 లక్షల నిధుల కేటాయింపు

సుభాష్‌నగర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): వెల్నెస్ సెంటర్ ఆధునీకరణ కోసం 30లక్షల నిధులు కేటాయించినట్లు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించేందుకు టెండర్లు పిలిచారని సెప్టెంబర్‌లో పనులు ప్రారంభిస్తారని తెలిపారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి 30లక్షల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సిర్పహన్మాండ్లు మాట్లాడుతూ మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి సహకారంతో వెల్నెస్ సెంటర్‌ను పటిష్ట పరిచేందుకు అధికారులు చర్యలు చేపట్టారని అన్నారు. త్వరలో అన్ని సదుపాయాలు, సౌకర్యాలతో ఆధునీకరణ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు నరేంద్ర, రాధాకిషన్, వీరయ్య, సాంబశివరావు, పురుషోత్తంరావు, రమణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు

డిచ్‌పల్లి, 3 ఆగస్టు (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి మండలంలోని మెంట్రాశపల్లి గ్రామంలో ఆదివారం హరిహర దేవాలయంలో గణపతి రాధాకృష్ణ, జంటనాగుల విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా సాగింది. ఆలయన ప్రాంగణంలో అకండజ్యోతి ప్రజ్వలన,మండపరాధన పూజ హోమం వంటి కార్యక్రమాలను వేద బ్రహ్మణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహాలను ట్రాక్టర్ పై ఊరేగించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ మహిళా సేవాసమితి, హరిహర దేవాలయ కమిటీ గ్రామప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ నాయకుల ఎన్నిక


జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా రవీందర్, బుచ్చన్న

సుబాష్‌నగర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): పీఆర్‌టీయూ తెలంగాణ అధ్యక్ష, కార్యదర్శులుగా కనకపురం రవీందర్, నీరడిగొండ బుచ్చన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడిగా పొట్లూరి నాగేశ్వర్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

బ్రిడ్జీపై గుంతలు

● మరమ్మతులు చేయాలని కోరుతున్న ఉప్లూర్ రైతులు


కాలువవద్ద రహదారి బ్రిడ్జీపై ఏర్పడిన గుంతలు

కమ్మర్‌పల్లి, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఉప్లూర్ గ్రామ శివారులోని శ్రీరాంసాగర్ కాకతీయ కాలువ బ్రిడ్జీపైగల ప్రధాన రహదారి గతుకులమయమై ప్రమాదభరితంగా మారింది. రహదారిపై పెద్దగుంతలు ఏర్పడడంతో వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఈ రహదారి బ్రిడ్జీ మీదుగా రోజువారి వందల సంఖ్యలో వాహనాలు ఆర్‌ఆర్‌నగర్, ఏరగట్ల, పుణ్యక్షేత్రాలు తడపాకల్, గుమ్మిర్యాల, దొంచాందా, జగిత్యాల జిల్లా ఎర్దండి, వర్షాకొండా ఇబ్రహింపట్నం తదితర గ్రామాలకు రాకపోకలు సాగిస్తుంటారు. గ్రామ రైతులు కాకతీయ కాలువదాటి ఉన్న తమ వ్యవసాయ పొలాలకు ఈరహదారగుండానే రాకపోకలు సాగిస్తుంటారు. గతంలో గుంతలమయమైన రహదారిని అధికారులు తూతూమంత్రంగా మరమ్మతులు చేపట్టడంతో నాణ్యతలోపం కారణంగా అతితక్కువ కాలంలోనే యథాస్థితికి చేరి గతుకులమయంతో ప్రమాదభరితమయింది. బ్రిడ్జీపై ఏర్పడిన గుంతల కారణంగా పలు వాహనాలు గుంతలు ఎక్కడున్నాయో తెలియక ప్రమాదాలకు లోనవుతున్నారు. ఇదిలాఉండగా ఇటీవల ఈ బ్రిడ్జీమీదుగా భారీ వాహనాలు (టీటీ తరలించే టస్కర్ వాహనాలు) రాకపో కలు సాగిస్తుండడంతో కాకతీయ కాలువ బ్రిడ్జిపై పెద్దగా గుంతలు ఏర్పడ్డాయి. అప్రోచ్ రోడ్డు వర్షలకు కోతకు గురై గుంత ఏర్పడింది ఆద మరిస్తే గుంతలో పడే ప్రమాదంఉందని ఈ ప్రాంత రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి త్వరితగతిన రహదారికి మరమ్మత్తుల పనులు చేపట్టాలని, ఇరుకుగా ఉన్న బ్రిడ్జీని వెడల్పుచేయాలని స్థానికులు, వాహనదారులు, రైతులు కోరుతున్నారు.

చలో గోవా పోస్టర్ల ఆవిష్కరణ


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పీసీసీ చీఫ్

సుభాష్‌నగర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ఆగస్టు 7న గోవాలో జరిగే అఖిల భారత ఓబీసీ మహాసభ గోడపోస్టర్లను పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి కార్యాలయంలో ఆదివారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ ఓబీసీ జాతీయ మహాసభకు పెద్ద ఎత్తున తరలివెళ్లడం పట్ల మహేష్‌కుమార్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారని తెలిపారు. కేంద్రం వెంటనే 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఆమోదించాలని డిమాండ్ చేశారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్, ఆకుల ప్రసాద్, దర్శనం దేవేందర్, చంద్రకాంత్, శ్రీలత, అజయ్, బసవసాయి, సదానంద్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌లను మంజూరు చేయాలి

● వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ


మాట్లాడుతున్న జాతీయ అధ్యక్షురాలు

బోధన్,ఆగస్టు3(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం చేయూత పింఛన్‌లు అన్ని తక్షణమే పెంచాలని, నూతన పింఛన్‌లను మంజూరు చేయాలని వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని పీఆర్‌టీయూ భవన్‌లో వికలాంగుల చేయూత పింఛన్‌దారుల మహగర్జన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 5వ తేదిన కామారెడ్డి జిల్లా కేంద్రానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వస్తున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు 6వేల రూపాయలు, వృద్ధులు, వితంతువులకు, నేత, గీత, బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయూత పింఛన్‌లను 4వేల రూపాయలకు పెంచాలన్నారు. కండరాల క్షీణత వారికి 15వేల రూపాయలు తక్షణమే పెంచాలని డిమాండ్ చేశారు. ఈ నెల 13వ తేదిన హైదరాబాద్‌లో నిర్వహించే మహగర్జనను వికలాంగులు, చేయూత పింఛన్‌దారులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లస్సింగారి భూమయ్య మాదిగ, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు వీరప్ప, ఉపాధ్యక్షులు సలీం, యమున, జిల్లా కన్వీనర్ పద్మ, బండారి పోశెట్టి, పోచీరాం, అబ్బన్న, శివకాంత్, కిన్నెర మోహన్, ఎర్రోళ్ల మారుతి పాల్గొన్నారు.



హౌజింగ్ బోర్డులో రోడ్డు ఆక్రమించి ఇళ్ల నిర్మాణం చేపడుతున్న దృశ్యం

అధికారుల పర్యవేక్షణ లోపం

- సెట్‌బ్యాక్ లేని నిర్మాణాలు
- రోడ్లు సైతం కబ్జాచేస్తున్న వైనం

ఆర్మూర్ టౌన్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలో ఇంటి నిర్మాణాలతో పాటు కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ అధికారులు మాత్రం పర్యవేక్షించడం లేదు. నిర్మాణాలకు అనుమతిని ఇచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ ఒక్క నిర్మాణాన్ని పర్యవేక్షించకుండా చూసి చూడనట్ల వ్యవహరిస్తున్నారు. ఫిర్యాదులు వస్తే టౌన్ ప్లానింగ్ అధికారులు వెళ్లి నిర్మాణదారుడికి పనులను నిలిపివేయాలని చెప్పి వస్తున్నారే తప్ప మళ్లీ నిర్మాణదారుడు పనులు చేపట్టిన అటువైపు వెళ్లక పోవడంలో అంతర్యం ఏమిటి. పెర్కిట్‌లోని కుక్కల గుట్ట వెనకాల విద్యానగర్ కాలనీలో ఓ భవంతి నిర్మాణం ప్రధాన రోడ్డుకు చేపట్టారు. సెట్‌బ్యాక్ లేకుండా నిర్మాణం చేపట్టడంతో భవిష్యత్తులో వాహనాలు రోడ్లపై నిలపవలసి వస్తుంది. దీంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. అలాగే హౌజింగ్ బోర్డు కాలనీలో ప్రధాన రోడ్డు పక్కన ఓ ఇంటి యజమాని నిర్మాణం చేపడుతున్నాడు. ఆ నిర్మాణానికి సెట్‌బ్యాక్ తీసుకోవడం దేవుడెరుగు. ప్రధాన రోడ్డును కబ్జా చేసి నిర్మాణం చేపడుతుంటే కాలనీలోని కొందరు మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా టౌన్‌ప్లానింగ్ అధికారులు తూతూ మంత్రంగా వెళ్లి వచ్చారే తప్ప నిర్మాణాన్ని నిలపలేదు. అలాగే హుస్నాబాద్ కాలనీలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టగా ఇప్పటి వరకు ఏ ఒక్క అధికారి కూడా వెళ్లి చూసి వస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కానీ రాజారాం నగర్‌లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ప్లాట్‌లను కేటాయించగా ఇటీవల ఓ లబ్ధిదారుడు రేకుల షెడ్డు వేసుకుని జీవనం సాగిస్తుండగా ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా ఇంట్లో ఎవరు లేని సమయంలో టీపీపీవో జేసీబీ సహకారంతో నిర్మాణాన్ని కూల్చివేశారు. దీంతో వృద్ధులైన ఆ ఇంటి యజమానులు మున్సిపల్ కార్యాలయానికి వచ్చి కన్నీరు మున్నీరై కమీషనర్ రాజుకు విన్నవించుకున్నారు. డబ్బున్నావారు నిర్మాణం చేపడితే ఎలాంటి చర్యలు తీసుకోనని మున్సిపల్ అధికారులు ఓ పేదవాడు రేకుల షెడ్డు వేసుకుంటే కూల్చివేయడం ఎంతవరకు సబబునని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ పరిధిలో ప్రధాన రోడ్లను కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టిన పట్టించుకునే నాధుడు లేడని తమకు నచ్చిన వారికి ఒక న్యాయం నచ్చని వారికి ఒక న్యాయం చేయడంలో అంతార్యం ఏమిటోనని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపి రోడ్లను కబ్జా కాకుండా చూడాలని వేడుకుంటున్నారు.



మహేష్‌కుమార్ గౌడ్‌ను, మీనాక్షి నటరాజన్‌లను సన్మానిస్తున్న రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

శ్రమదానం కార్యక్రమానికి విశేష స్పందన

- గంట పాటు శ్రమదానం చేసిన కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రి సీతక్క, కాంగ్రెస్ నాయకులు

ఆర్మూర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆలూర్‌లో ఆదివారం జనహిత పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శ్రమదానం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఆలూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏఐసీసీ కార్యదర్శి, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క హాజరై శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో శ్రమదానం నిర్వహించి మైదానాన్ని చదును చేశారు. మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంకుడు గుంతలను తీశారు. పాఠశాల ఆవరణలో మరుగుదొడ్ల సైతం శుభ్రం చేశారు. శ్రమదానం కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మాజీ ఎమ్మెల్యేలు ఆకుల లలిత, ఏనుగు రవీందర్‌రెడ్డి, ఇంచార్జీలు వినయ్‌రెడ్డి, ముత్యాల సునీల్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మార చంద్ర మోహన్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సంపత్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆర్మూర్ నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరిస్తాం..

- పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్

ఆర్మూర్ నియోజక వర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. పలు సమస్యలను నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి తమ దృష్టికి తీసుకువచ్చారని వాటిని పరిష్కరిస్తామన్నారు. అంకాపూర్‌లో జరిగిన పతాకావిష్కరణ, లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ అంకాపూర్ రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా ఉందని, గ్రామంలో చేపట్టాల్సిన మౌలిక వసతుల సదు పాయాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అంకాపూర్ గ్రామ అభివృద్ధి పంటల సాగు, ఆర్జించిన ఖ్యాతిని మీనాక్షి నటరాజన్‌కు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వివరించారు. అనంతరం ఏఐసీసీ కార్యదర్శి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ అంకాపూర్ గ్రామం రాష్ట్రంలోనే అభివృద్ధి పథంలో పయనించడం అభినందనీయమన్నారు. ఇక్కడి మహిళలు ఎక్కువ శ్రమిస్తారని, పంటల సాగులో, అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలక మని స్థానిక నాయకులు తెలిపారన్నారు, అంకా పూర్ గ్రామం మైన నగరానికి మించిన అభివృద్ధి కనబడుతుందన్నారు.

పాదయాత్రలో పాల్గొన్న మీనాక్షి నటరాజన్

ఆలూర్ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమాల్లో ఏఐసీసీ కార్యదర్శి, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు. శనివారం రాత్రి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర విజయ్ నివాస గృహంలో బస చేసిన మీనాక్షి నటరాజన్ ఉదయం పాదయాత్రగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకుని శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టపడి పనిచేసిన వారికే గుర్తింపు లభిస్తుందన్నారు. పాఠశాలల్లో కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా రైతులను పిలవాలని సూచించారు. పాఠశాలల్లో రైతుల పిల్లలే విద్యను అభ్యసి స్తారన్నారు. అట్టడుగు వర్గాల కోసమే కాంగ్రెస్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జిలు వినయ్‌రెడ్డి, రాష్ట్రమార్క్‌ఫెడ్ చైర్మన్ మారగంగారెడ్డి, జిల్లా గంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మార చంద్రమోహన్,ముత్యాల సునీల్‌కుమార్, డీసీసీ అధ్యక్షుడు మానా ల మోహన్ రెడ్డి, ఈరవత్రి అనిల్, మాజీ ఎమ్మెల్యేలు ఆకుల లలిత, రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర విజయ్, నాయకులు యాల్ల సాయిరెడ్డి, ఖాందేష్ శ్రీనివాస్, లోక ముత్యంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోల వెంకటేష్, ప్రమోద్, గిరి పాల్గొన్నారు.



ఇంకుడుగుంత తవ్వుతున్న రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్



ఆలూర్‌లో శ్రమదానంలో పాల్గొన్న మంత్రి సీతక్క



ఆలూర్‌లో శ్రమదానంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క



గల్ఫ్ కార్మికులతో సహపంక్తి భోజనం చేస్తున్న పీసీసీ చీఫ్ మహేష్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రి సీతక్క,

గల్ఫ్ కార్మికుల కుటుంబాలతో సహపంక్తి భోజనాలు

జక్రాన్‌పల్లి, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడం కోసం కాంగ్రెస్ చేపట్టిన జనహిత పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని అర్గుల్ గ్రామంలో పీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది. అంతకుముందు మహేష్‌కుమార్ గౌడ్‌ను, మీనాక్షి నటరాజన్ ను, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్కను నిజామాబాద్ రూరల్ ఏమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి వారిని శాలువతో సన్మానించారు. సభ ముగిసిన అనంతరం జిల్లాకు చెందిన సుమారు 55 మంది బాధిత గల్ఫ్ కార్మికుల కుటుంబాల సభ్యులతో పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, నిజామాబాద్ రూరల్, బోధన్, జుక్కల్ ఎమ్మెల్యేలు డాక్టర్ భూపతిరెడ్డి, పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీకాంతరావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, కార్పొరేషన్ చైర్మన్‌లు మానాల మోహన్‌రెడ్డి, ఈరవత్రి అనిల్, తాహేర్‌బిన్ హందాన్, నిజామాబాద్ మార్కెట్ కమిటి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, వినయ్‌రెడ్డి, ముత్యాల మనోహర్‌రెడ్డి, నాగేష్‌రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. అనంతరం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేసిన మేలును ఎప్పటికి మర్చిపోలేమని గల్ఫ్ కార్మికులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ ఎం. సాయిరెడ్డి, సింగిల్ విండోల చైర్మన్‌లు ఆర్మూర్ గంగారెడ్డి, కాటిపల్లి నర్సారెడ్డి, మాజీ ఎంపీపీ అప్పాల పెద్ద రాజన్న, మాజీ జడ్పీటీసీ సూర్య సురేష్, కాంగ్రెస్ నిజామాబాద్ రూరల్ నాయకుడు సొప్పరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారం దిశగా సహకార సంఘం అడుగులు

- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తి ఆర్గనైజేషన్ల ఏర్పాటు
- రైతులను మోసం చేస్తున్న నకిలీ దందాకు కళ్లెం

సదాశివనగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): నకిలీ విత్తన కంపెనీలు, పురుగు మందులు, ఎరువుల ద్వారా నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కొత్త వ్యాపార విధానాన్ని ప్రవేశ పెట్టబోతుండటం రైతులకు మేలు జరుగుతుందన్న ఆశాభావం వ్యక్తమవుతుంది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలోనే రైతు ఉత్పత్తి ఆర్గనైజేషన్(ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్)లను ఏర్పాటు చేడానికి సహకార యూనియన్ అడుగులు వేస్తోంది. ఇటీవల హైదారాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వ్యవసాయ శాక మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రైతు ఉత్పత్తి ఆర్గనైజేషన్ల ఏర్పాటు వలన సహకఆర సంఘాల ఆర్థిక అభివృద్ధితో పాటు రైతులకు మేలు జరుగుతుందని తెలియజేసినట్లు సహకార సంఘాల చైర్మన్లు తెలపడం జరిగింది. రాష్ట్రంలో సుమారు 1100ల సహకార సంఘాలు కొనసాగుతుండగా వాటిలో 311 మొదటి విడుతలో ఎంపిక చేయడం సంతోషకర విషయం. వాటిలో సదాశివనగర్, అడ్లూర్ ఎల్లారెడ్డిఎంపిక కావడం సంతోషకరమైన విషయం.

రైతు ఉత్పత్తి ఆర్గనైజేషన్ల విధి విధానాలు..

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు మనుగడ కష్టతరం అవుతున్న ఈ సమయంలో రైతు ఉత్పత్తి ఆర్గనైజేషన్లు ఏర్పాటు కావడం సహకార సంఘాల వ్యాపారం దివగా ప్రయాణం కొనసాగించవచ్చు. మొదటగా సహకార సంఘాలలో సభ్యత్వం ఉన్న వారితో పాటుగా ఇతర రైతులు కూడా ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్‌లో సభ్యత్వం పొందాల్సి ఉంటుంది. ఒక వ్యక్తి రూ.2వేలను చెల్లించి ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్‌లో చేరాల్సి ఉంటుంది. ఈ ఆర్గనైజేషన్ ద్వారా సుమారు రూ.15లక్షలు రైతు ఉత్పత్తి ఆర్గనైజేషన్లు చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం తనవంతుగా రూ.15లక్షలు రైతు ఉత్పత్తి ఆర్గనైజేషన్లకు అందిస్తుంది. మొత్తం రూ.30లక్షలతో రైతు ఉత్పత్తి పురుగుల మందులు, ఎరువులు, తదితర వ్యాపారాలు కొనసాగిస్తూ ఆర్థికంగా అభివృద్ధి సాధించుకోవడం జరుగుతుంది. రైతు ఉత్పత్తిదారుల ఆర్గనైజేషన్‌లో వచ్చిన లాభాలు తిరిగి ఆర్గనైజేషన్‌లోని సభ్యులకు పంచడం జరుగుతుంది. దింతో ప్రతి సభ్యుడికి ఆర్థిక తోడ్పాటు అందించడంతో పాటు నకిలీ వ్యాపారం లేకుండా నేరుగారైతులకు కావాల్సిన సరుకుల అందుతాయి.



అడ్లూర్ ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

ఎఫ్‌పీవోల పురోగతి సహకార యూనియన్, ప్రభుత్వం మద్దతు

రైతు ఉత్పత్తి ఆర్గనైజేషన్లు అభివృద్ధి చెందడానికి మొదట విడుతలో ఎంపిక చేసిన 311 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఒక్కో సహకార సంఘానికి రూ.3.16లక్షల చొప్పున రూ.9.85కోట్లు సహకార యూనియన్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో అందించడం శుభపరిణామం. సభ్యులకు, నిర్వహాకులకు, చైర్మన్, కార్యదర్శులకు శిక్షణ కేంద్రాలను తరగతులు ఏర్పాటు చేశారు. త్వరలోనే ఎఫ్‌పీవోలు సమర్థవంతంగా పనిచేసి మరింత మెరుగైనా సేవలు అందించడానికి మూడు శిక్షణ కేంద్రాలను అధనంగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషిచేస్తుంది.

రైతు ఉత్పత్తిదారుల ఆర్గనైజేషన్ ద్వారా రైతులకు నాణ్యమైన ధరలకు ఉత్పత్తులు అందుతాయి..

- వి.కమలాకర్‌రావు, విండో చైర్మన్



రైతు ఉత్పత్తిదారుల ఆర్గనైజేషన్‌లు సమర్థవంతంగా పనిచేస్తే సహకార సంఘాలకు మంచిరోఉలు వచ్చినట్లే అవుతుంది. మన వాటా సగం ఉంటే కేంద్ర ప్రభుత్వ వాటా సగం ఆర్థిక తోడ్పాటు అందించడం ద్వారా ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల వ్యా పారులు సహకార సంఘాల ఆధ్వర్యంలోనే కొనసాగుతాయి. ఆర్థిక లాభాలతో పాటు నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు రైతులకు అందుతాయి. వీటి ద్వారా రైతు ముంగిట్లోనే విత్తన ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేసుకుంటే నకిలీ విత్తనాల బెడద రైతులకు ఉండదు.

దొంగల అలజడి

- జిల్లాలో వరుస చోరీలతో హడలెత్తిస్తున్న దొంగలు
- పగలు, రాత్రులు తేడా లేకుండా చోరీలకు పాల్పడుతున్న వైనం
- తాళం ఉన్న ఇళ్లే టార్గెట్
- దారిదోపిడీలు, చోరీని అడ్డుకుంటే దాడులు
- నెల వ్యవధిలో పదులసంఖ్యలో చోరీలు
- పోలీసులకు సవాల్‌గా మారుతున్న వరుస దొంగతనాలు
- జాగ్రత్తగా ఉండాలంటున్న పోలీసులు

కామారెడ్డిటౌన్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో దొంగలు వరుస చోరీలతో అలజడి సృష్టిస్తున్నారు. పగలు, రాత్రులు అనే తేడాలేకుండా చోరిలకు పాల్పడుతూ లక్షల విలువ చేసే సొత్తును దోచుకెళ్తున్నారు. తాళం వేసిన ఇళ్లనే ప్రధానటార్గెట్‌లుగా చేసుకొని నగదు, బంగారం, వెండి ఆభరణాలను ఎత్తుకెళ్తున్నారు. మరికొందరైతే దారి దోపిడీలు చేస్తు అడ్డుకుంటే దాడులు చేస్తున్నారు. నెల వ్యవధిలో పదులసంఖ్యలో చోరీలు జరిగాయి. ఏదైనా ఓ మండలంలో ఉదయం, మధ్యాహ్నం పూట రెక్కీ నిర్వహిస్తున్న దొంగలు తాళం వేసిన ఇళ్లను గమనించి రాత్రిపూట చోరీలకు పాల్పడుతున్నారు. ప్రజల సంచారం ఆయా ప్రాంతాల్లో ఎక్కువగా లేకుంటే మ ధ్యాహ్నం పూటనే చోరిలు చేస్తున్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున దొంగతనాలు జరిగితేనో లేదంటే ఎవరైనా సోషల్‌మీడియాలో వైరల్ చేస్తేనో దొంగతనాల విషయాలు బయటపడుతుండడంతో ప్రజలకు తెలుస్తుంది. వరుస దొంగతనాలతో జిల్లా ప్రజలు బెంబెలెత్తుతున్నారు. దాదాపు జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో పోలీసుల కండ్లు కప్పి దుండగులు చోరిలకు పాల్పడుతున్నారు.



బిచ్కుందలో జరిగిన చోరీ వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు

తాళం వేసిన ఇళ్లే టార్గెట్

కామారెడ్డి జిల్లాలో తాళం వేసిన ఇళ్లనే దోంగలు టార్గెట్‌చేస్తు దోచుకెళ్తున్నారు. గత నెల 31న బీర్కూర్ మండల కేంద్రంలో రెండు ఇళ్లలో చోరీ చేశారు. మండల కేంద్రంలోని రంగాజీనగర్ కాలనీకి చెందిన విజయలక్ష్మీ ప్రభుత్వ టీచర్‌గా పనిచేస్తున్నారు. ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లడంతో తాళం పగలగొట్టి అర తులం బంగారం, 20తులాల వెం డి, నగదు దోచుకెళ్లారు. అదేకాలనీలో నివాసం ఉండే అంజమ్మ హైదరాబాద్‌కు వెళ్లగా ఇంటి తాళం పగులగొట్టి రూ.10వేల నగదు ఎత్తుకెళ్లారు. బిచ్కుందలోని రెండురోజుల క్రితం ఇంటి తాళం పగలగొట్టి నగదు,ఆభరణాలను దొచుకెళ్లారు. దోమకొండ మండలంలోని సంగమేశ్వర్ గ్రామంలో తాళం వేసిన ఇంట్లో మూడు తులాల బంగారంతో పాటు రూ. 1 లక్షకుపైగా నగదును ఎత్తుకెళ్లారు. మద్నూర్ మండలంలో మూడు ఇళ్లలో చోరీ చేసి నగదును దోచుకెళ్లారు. దొంగలు సంచరిస్తున్న విజివల్స్ సీసీకెమెరాలో రికార్డు అయ్యాయి. గత నెల 25న భిక్కనూర్ మండలంలోని అంతంపల్లి శివారులో రెడిమిక్స్ ప్లాంట్‌లో ఉన్న ఇద్దరు వాచ్‌మెన్‌లపై దాడిచేసి ఇనుపపైపులు, రూ.15లక్షల విలువగల విలువైన వస్తువులు ఎత్తుకెళ్లారు.అక్కడే ఉన్న జేసీబీని సైతం ధ్వంసం చేశారు. ఈ కేసులో రెండురోజుల క్రితం దుండగులను పోలీసులు అరెస్టుచేసి జైలుకు తరలించారు. సదాశివనగర్ మండలంలోని ధర్మారావుపేట, మర్కల్ గ్రామాలలో తాళం వేసిన ఇళ్లలో చోరీ చేసి నగదు, అభరణాలను ఎత్తుకెళ్లారు.ఈ దొంగతనాలే కాకుండా దారిదోపిడిలకు సైతం పాల్పడుతున్నారు.జూన్ 28న కామారెడ్డి పట్టణంలోని గాంధీనగర్‌లో తాళం వేసిన ఇంట్లోకి దోంగలుప్రవేశించి రూ. 50 వేల నగదు, బంగారు,వెండి ఆభరణాలనుదోచుకెళ్లారు.దేవునిపల్లి పోలీసుస్టేషన్ పరిదిలోని గురురాఘవేంద్రకాలనీలోని ఓ ప్రభుత్వ ఉద్యోగి ఇంటి తాళం పగలగొట్టి 16తులాల బంగారు అభరణాలు, రూ.60వేలను ఎత్తుకెళ్లారు. ఇదే పీఎస్‌పరిధిలో జూన్ నెలలో ఓ ఇంటి తాళం పగలగొట్టి రెండు తులాల బంగారు నెక్లెస్, చైన్, చెవిమటిలు, 20 తులాల వెండి కాళ్లపట్టీలు, కొంత నగదును ఎత్తుకెళ్లారు. ఇవేకాక చాలాచోట్ల దారి దోపిడీలు చేస్తున్నారు. ఇలాంటి సంఘటననే కామారెడ్డి జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. ఈ నెల 18న దోమకొండ మండలం చింతమన్‌పల్లి గ్రామానికి చెందిన చిన్నగంగయ్యను ఓ మహిళ లిఫ్ట్ అడిగి మార్గమధ్యలో బండి ఆపమని కోరింది. బండిఆపిన గం గయ్య వద్దకు ఇద్దరు దుండగులు వచ్చి రూ.28వేలను ఎత్తుకెళ్లారు. ఈ కేసును పోలీసులు చేధించి వారిని కటకటలోకి నెట్టారు.దేవునిపల్లి పోలీసుస్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై గతనెలలో హైదరాబాద్ నుంచి నిజామాబాద్ వెళ్తున్న లారీలో నుంచి రూ.4లక్షల విలువ చేసే సెల్‌ఫోన్‌లను దొంగిలించుకుని పోయారు. ఇలా జిల్లాలోని చాలాచోట్ల తాళం వేసిన ఇండ్లు, దారిదోపిడిలు చోటుచేసుకుంటున్నాయి.

పోలీసుల కళ్లు కప్పి.. దొంగతనాలకు పాల్పడుతూ

జిల్లాలో దొంగలు పోలీసుల కండ్లు కప్పి వరుస చోరిలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్ విసురుతున్నారు. పగలు రా త్రుల్లోనే పోలీసులు ప్రత్యేక బృందాల ద్వారా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న, ప్రత్యేక టీములను నిఘా ఏర్పాటు చేస్తునప్పటికి వారి కళ్లు కప్పి దొంగలు వరుస చోరీలకు పాల్పడుతుండడం పోలీసులకు కంటిమీదా కునుకులేకుండా చేస్తున్నారు. జిల్లాలో దొంగతనాల నివారణకు పోలీసు శాఖ అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నప్పటికి సత్ఫలితాలు రావడం లేదు. అయితే కొం దరు సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహణలో నిర్లక్ష్యం కనబరస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో రాత్రి రెండు సార్లు పెట్రోలింగ్‌వాహనం సైరన్ వినిపించేదని ఈ మధ్యకాలంలో పలుచోట్ల పోలీసు సైరన్ సౌండ్ వినిపించడం లేదని ప్రజలు పేర్కోనడం గమనార్హం. దీంతో పోలీసు శాఖ మరింత అప్రమత్తంగా నడుచుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది.



కామారెడ్డి గాంధీనగర్‌లో జరిగిన చోరీ వివరాలు తెలుసుకుంటున్న సీఐ నరహరి

జాగ్రత్తగా ఉండాలంటున్న పోలీసులు

ప్రస్తుతం మార్కెట్‌లో అత్యధునికమైన సీసీ కెమెరాలు అందుబాటులో ఉన్నాయి. వీటిని కాలనీల్లోని ప్రధాన కుడళ్లలో, అపార్టుమెంట్లలో, ఇళ్లలో ఏర్పాటు చేసుకోవాలి. దొంగతనాలు జరిగిన సమయంలో ఈ సీసీ ఫుటేజిలా ద్వారా దొంగలను సు లువుగా గుర్తించవచ్చు. ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నట్లయితే దొంగతనాలు జరగకుండా అవకాశం ఉంటుంది. ఇంటి నుంచి బయటకు వెళ్లే సమయంలో విలువైన బంగారం, వెండి వస్తువులు, పెద్ద మొత్తంలో నగదు ఇంట్లో వదిలి వెళ్లకూడదు. ఇంటి లోపల లైటు వేయడంతో ఇంటి ముందు చెప్పులు వేసి ఉంచాలి. బ్యాంకుల్లోని లాకర్లలో విలువైన వస్తువులు పెట్టుకోవాలి. ఇంటి పరిసరాల్లో అనుమనితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఎక్కువ రోజులు ఊరికి వెళ్లాల్సి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఇంటికి సంబంధించిన తలుపులు, కిటికిలు జాగ్రత్తగా వేయాలి. ఎవరైన గుర్తు తెలియని వ్యక్తులు మీ ఫిర్యాదు లేకుండా కరెంటు రిఫేర్, బాత్‌రూమ్ రిపేర్, అభరణాలను శుద్ది చేస్తాం లాంటివి చెప్పుతూ వెరైన వస్తే వారిని విచారించాలి. అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

డ్రైనేజీలు ఇలా ఉంటే వ్యాధులు వ్యాపించవా?



అధ్వానంగా ఉన్న మురుగు కాలువ

బాన్సువాడ రూరల్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలంలోని హన్మాజీపేట్ గ్రా మంలో డ్రైనేజీలు చెత్తా చెదారం, పిచ్చి మొక్కలతో నిండిపోయి దోమలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యం బారిన పడే ఆస్కారం ఉందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు చేయాల్సి ఉన్నప్పటికీ పారిశుద్య పనులు చేపట్టడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు డ్రైనేజీలను శుభ్రపరిచి దోమలు వ్యాప్తి చెందకుండా అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యారంగాన్ని బలోపేతం చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్

సుభాష్‌నగర్, ఆగస్టు 3(ఆంధ్రజ్యోతి):విద్యారంగాన్ని బలోపేతం చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పక తప్పదని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, నాగరాజులు అన్నారు. జిల్లా కేంద్రంలోని కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్‌లో ఆదివారం రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు విద్యారంగానికి అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. అనుమతి లేకుండా నడుపుతున్న పాఠశాలపై చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ మెనూ ఫెస్టోలో ప్రకటించినట్లు విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని ప్రకటించిన హామీని తుంగలో తొక్కిందన్నారు. విద్యార్థులకు రావాల్సిన ఉపకార వేతనాలు, రీయంబర్స్‌మెంట్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యావిధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ప్రజాప్రతినిధులను గ్రామాల్లో అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జాతీయ నాయకులు మహేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధు, జన్నారపు రాజేశ్వర్, శ్రీకాంత్, సంతోష్, గౌతంకుమార్, మస్తాన్, తిరుపతి, అజయ్, ప్రణయ్, శ్రీనివాస్, రాజాప్రతాప్, నాగరాజు, శ్యామ్, ఝాన్సీ, దీపాలక్ష్మీ, గణేష్, సందీప్, వెంకటేశ్, రాజేష్, మహేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్

జక్రాన్‌పల్లి, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.భాస్కర్ అన్నారు. ఆదివారం సిరికొండ మండలం తాళ్లరామడుగు గ్రామంలో జిల్లా అధ్యక్షుడు గంగారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 2లక్షల రుణమాఫీ నేటికి పూర్తి స్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. రైతు భరోసా పథకం అటకెక్కిందని అన్నారు. వృద్ధాప్య, వికలాంగుల, ఒంటరి మహిళల పెన్షన్లు సంవత్సరం కాలం దాటిన పెంచలేదన్నారు. ఇందిరమ్మ ఇళ్లు నిజమైన లబ్ధిదారులకు ఇవ్వడం లేదని ఆరోపించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని గత ప్రభుత్వంపై ఆరోపణలు చేసి మేము అధికారంలోకి వస్తే పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను అమలు చేయాలని చూస్తుందని క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో రైతు వ్యతిరేక నల్ల చట్టాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుద్దు గంగాధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

ప్రతీ ఒక్క కార్యకర్తకు అండగా ఉంటాం

నిజామాబాద్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి):స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనహిత పాదయాత్ర జిల్లాలో విజయవంతమైంది. శనివారం సాయంత్రం ఆర్మూర్ పట్టణంలో నిర్వహించిన పాదయాత్రతో పాటు ఆదివారం అర్గుల్ జాతీయ రహదారి వద్ద నిర్వహించిన ఉమ్మడి జిల్లా కార్యకర్తల సమావేశానికి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఉమ్మడి జిల్లా కార్యకర్తల సమావేశంలో ముఖ్యంగా పార్టీని క్షేత్రస్థాయిలో ఏ విధంగా బలోపేతం చేయాలి, ప్రభుత్వ పథకాలను ఏ విధంగా అమలు చేయాలనే విషయంలో మండల కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్ నాయకుల నుంచి అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గత పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీతో కొట్లాడిన వారికి టిక్కెట్లు ఇవ్వాలని కోరారు. డబ్బులు లేవని చూడకుండా టిక్కెట్లు ఇచ్చి గెలిపించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రజల్లోకి పథకాలను తీసుకెళ్లడంలో విఫలమవుతున్నామని సోషల్ మీడియాను ఎక్కువగా ఉపయోగించాలని నాయకులు సూచించారు. 2లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో కాలేదని 2లక్షలపైన రుణమాఫీ కూడా చేయాలని కోరారు. కార్యకర్తల మనోగతాన్ని పీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి, జిల్లాకు చెందిన ముఖ్యనేతలంతా నిదానంగా విన్నారు. ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటూ లాభం చేకూర్చే విధంగా పనిచేస్తామని నాయకులు తెలిపారు. గల్ఫ్ బాధితుల విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం 5లక్షల సహాయం అందిస్తుందని ఈ పథకం దేశంలో ఎక్కడా లేదని పలువురు బాధితులు సమావేశంలో తెలియజేశారు.

● జనహిత పాదయాత్ర సక్సెస్...

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనహిత పాదయాత్ర 4వ రోజు జిల్లాలో ముగిసింది. శనివారం నిర్వహించిన పాదయాత్రతో పాటు ఆదివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. టీపీసీసీ అధ్యక్షుడి సొంత జిల్లా కావడంతో నేతలంతా ఏకతాటిపైకి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో పార్టీ క్యాడర్‌లో జనహిత పాదయాత్ర నూతన ఉత్సాహాన్ని నింపింది. ఉమ్మడి జిల్లా కార్యకర్తల సమావేశంలోనూ సీనియర్ నాయకులకు, పార్టీలో కష్టపడిన వారికి పెద్ద పీట వేస్తామని నాయకులు చెప్పడం కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపింది.

చెస్ పోటీలకు జిల్లా క్రీడాకారులు



ఎంపికైన జిల్లా క్రీడాకారులు

సుభాష్‌నగర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి):రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు జిల్లా క్రీడాకారులను ఎంపిక చేశారు. జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అభ్యాస పాఠశాలలో ఎంపికలనునిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎల్ఎన్ నరేంద్రకుమార్ షా హాజరై విజేతలను ప్రకటించారు. విశిష్ట అతిథిగా హాజరైన హర్దీప్‌సింగ్ మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో పాల్గొని జిల్లాకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రకటించారు. సీనియర్ల విభాగంలో మోహన్, శివచరణ్, అభిజిత్, బ్రహ్మానందంలు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సామ్రాట్‌యాదవ్, అసోసియేషన్ ప్రతినిధులు రమేష్, గుగులోత్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయం మేరకే స్థానిక ఎన్నికల్లో టికెట్లు

(5వ పేజీ తరువాయి)

ఇప్పటికే బీఆర్ఎస్‌లో నాలుగు ముక్కలాట నడుస్తుందని ఆస్తి పంపకాల కోసం కేటీఆర్, కవిత కొట్లుకుంటున్నారని అన్నారు. దేవుళ్ల పేరు చెప్పుకొని ఓట్లు అడిగే బీజేపీకి తెలంగాణలో స్థానం లేదన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుంటే బీజేపీలో ఉన్న బీసీ ఎంపీలు బండి సంజయ్, అర్వింద్, ఈటెల రాజేందర్‌లు ఏం చేస్తున్నారని మీరు బీసీ బిడ్డలు కాదా అని ప్రశ్నించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, హాజరైన పార్టీ శ్రేణులు

నాయకులు సేవకులుగా ఉండాలి..

: జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క

నాయకులు సేవకులుగా ఉన్నప్పుడే గుర్తింపు వస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. అందరిని గౌరవించాలని గ్రూపులు ఉండవద్దన్నారు. గ్రూపులు కడితే మరో గ్రూపు తయారై సమానంగా నాయకులు తయారవుతారని అలా కాకుండా అందరు కలిసి పనిచేస్తే బలంగా ఉంటామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

గత ప్రభుత్వ తప్పులను తెలపాలి..

: బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

గత ప్రభుత్వ హయాంలో చేసిన తప్పులను ప్రజలకు తెలియజేయాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులు, కాళేశ్వరం ప్రాజెక్టు ఎలా కూలిపోయిందో తెలియజేయాలన్నారు. మోదీ ప్రభుత్వం 12 ఏళ్లలో ప్రభుత్వ వ్యవస్థలను ప్రైవేటీకరించిందని ఏ ఒక్కరికీ ఉద్యోగం ఇవ్వలేదన్నారు. జిల్లాలో పామాయిల్ పంటను ప్రోత్సహిస్తున్నామని త్వరలోనే పామాయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామన్నారు.

ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తారా..

: ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ

రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు విషయంలో బీజేపీ నేతలు మాట మారుస్తున్నారని 10 శాతం ముస్లింల రిజర్వేషన్లు తీసివేయాలని డిమాండ్ చేస్తున్నారని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి దమ్ముంటే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలవుతున్న రిజర్వేషన్లు తొలగిస్తారా అని అన్నా రు. మోదీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో, మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్ నియోజకవర్గంలో ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని అన్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ.. రూరల్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న 21వ ప్యాకేజీ పనులను పూర్తి చేయాలని 90 శాతం పూర్తయిన ప్రాజెక్టుకు నిధులు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో ఎర్రజొన్న, పసుపు మద్దతు ధర కోసం పోరాడిన రైతులపై కేసులను ఎత్తివేయాలన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ నాయకుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ షెట్కార్, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్‌రావు, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, కార్పొరేషన్ చైర్మన్లు ఈరవత్రి అనిల్, తాహెర్‌బిన్ హుందాన్, అజ్మత్ ఉల్లా హుస్సేన్, మాజీ ఎమ్మెల్సీలు అరికెల నర్సారెడ్డి, ఆకుల లలిత, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జిలు వినయ్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, నాయకులు ముప్పగంగారెడ్డి, శేఖర్‌గౌడ్, మారాచంద్రమోహన్, మునిపల్లి సాయిరెడ్డి పాల్గొన్నారు.

కృత్రిమ మేథో ద్వారా వచ్చిన విప్లవాత్మకమైన మార్పు



మాట్లాడుతున్న రిజిస్ట్రార్

డిచ్‌పల్లి, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి):క్లిష్టమైన ఖరీదైన వ్యాపార వ్యూహాలు సులభతరం అవుతాయని టీయూ రిజిస్టర్ ప్రొఫెసర్ యాదగిరి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ కామర్స్ సదస్సు లో గూగుల్‌మీట్ ద్వారా నిర్వహించిన సదస్సు కు ముఖ్య అతిథి హధారురైన ఆయన మాట్లాడారు.పూర్వ కాలం లో వ్యాపార లావాదేవీలు ప్రతీ ఒక్కటి రాతప్రతులు ద్వారా జరిగేవని అనంతరం 1970 ప్రారంభం ఐన దేశ డిజిటల్ విప్లవం క్రమంగా1990 నుండి మరింత వేగం పొందుకొని 2000 సంవత్సరం నుండి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరింత విస్తరించింది అన్నారు. ఈ క్రమం లో వ్యాపార చలకాలం డాటా అనాలసిస్, క్లౌడ్ టెక్నాలజీ, ఆర్టిఫిసియల్ టెక్నాలజీ, సోషల్ మీడియా, బ్లాక్ చైన్ విస్తరించడం వల్ల వ్యాపారం అంతర్జాతీయం గా విస్తారంగా అభివృద్ధి చెందిందన్నారు. ఈ సదస్సు లో రాణి దుర్గావతి విశ్వవిద్యాలయం జబల్‌పూర్ వైస్ ఛాన్సలర్ రాజేష్ కుమార్ వర్మ, ప్రొఫెసర్ సునీల్ సంజయ్ తివారి, ప్రొఫెసర్ గౌతం, ప్రొఫెసర్ ప్రమోద్, ప్రొఫెసర్ అబోసుక్లా, ప్రొఫెసర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల హాస్టల్ ఎదుట ప్లకార్డులతో నిరసన

డిచ్‌పల్లి,3ఆగస్టు (ఆంధ్రజ్యోతి):టీయూలో ఏబీవీపీఆధ్వర్యంలో ఆదివారం బాలికల హాస్టల్ ముందు వీ వాంట్ జస్టిస్ ప్లకార్డులు పట్టుకొని విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీరాష్ట్ర ప్రతినిధి మోహన్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం పేరుతో ఉన్న విశ్వవిద్యాలంలో అనేక సమస్యలు రా జ్యం వెళుతున్నా యి అని ఆయన విమర్శించారు రూస ఫండ్స్ ద్వారా హాస్టల్ భవనకి నిధులు మంజూరైన ప్రజా ప్రతినిధులు హాస్టల్ భవన నిర్మాణం పట్ల నిర్లక్ష తగదన్నారు.అధికారులు సందించింది హాస్టల్ నిర్మాణానికి భూమి పూజ చేయకుంటే ఎబివిపి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతాం అనిహెచ్చరించారు.ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ అధ్యక్షులు పృథ్వీకార్యదర్శి సమీర్ ఉపాధ్యక్షులు మనోజ్ నాయకులు అనిల్,అఖిల్,లెనిన్, సాయి,సరిత, రాహుల్, ఉపేందర్ పాల్గొన్నారు.

సూర్యుడి అస్తమయంలో వర్ణాలు



కనువిందు చేసిన దృశ్యం

సుభాష్‌నగర్,ఆగస్టు3(ఆంధ్రజ్యోతి):సూర్యుడిఅస్తమయంలో బంగారు వర్ణాలు కనువిందు చేశాయి. మాక్లూర్ మండలంలోని మాదాపూర్ గ్రామ పరిధిలో సూర్యుడు అస్తమించేటప్పుడు భూమిపైన ఆకుపచ్చని తివాచి పరిచినట్లు పంటలు ఆకర్షణగా ఆకాశంలో బంగారు వర్ణాలు, పచ్చని చెట్టు కనువిందు చేశాయి.ఈ దృశ్యం ఆంధ్రజ్యోతి కంటికి చిక్కింది. అటుగా వెళ్లేవారికి ఈ దృశ్యం కనువిందు చేసింది.

ఆరోగ్య యోగా కేంద్రం ప్రారంభం



యోగా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): నగరంలోని వినాయక్‌నగర్, శ్రీనగర్ కాలనీ రోడ్ నెంబర్ 4లో ఏర్పాటు చేసిన ఆరోగ్య కేంద్రా కేంద్రాన్ని ఆదివారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మోదీ అధికారంలో వచ్చాక అంతర్జాతీయ స్థాయిలో యోగాకు గుర్తింపు వచ్చిందని అన్నారు. నేటి ఆధునిక జీవనశైలిలో మానవుడు శారీరకంగా, మానసికంగా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్న ఈ పరిస్థితుల్లో యోగా సాధన ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీకార్పొరేటర్ పంచరెడ్డి లావణ్య, లింగం,యోగా గురువులు రంజిత్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగొళ్ల లక్ష్మీనారాయణ, హరీష్ పాల్గొన్నారు.

క్లాస్-4 ఉద్యోగికి అధికారుల వేధింపులు

(5వ పేజీ తరువాయి)

మహిళా కమిషన్‌ను ఆశ్రయించగా మంగళవారం విచారణకు ఆదేశించినట్లు సమాచారం. విచారణ అధికారిగా జిల్లా ఇన్‌చార్జి బీసీ సంక్షేమ అధికారి ఉండటంతో ఏబీసీడీవోకు సదరు అధికారి బంధువు కావడంతో విచారణ పక్కదారి పడుతుందనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ తనకు న్యాయం చేయాలని బాధితురాలు వేడుకుంటుంది.

ఏబీసీడీవోకు జిల్లా అధికారి అండదండ...

జిల్లా బీసీ సంక్షేమ శాఖలో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారిగా పనిచేస్తున్న వ్యక్తికి ప్రస్తుతం జిల్లా ఇన్‌చార్జి బీసీ వెల్ఫేర్ అధికారిగా పనిచేస్తున్న వ్యక్తి పూర్తి అండదండగా ఉంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇద్దరి మధ్య బంధుత్వం ఉండటంతో ఏబీసీడీవో ఏం చేసినా చెల్లినట్లుగా వ్యవహారం నడుస్తున్నట్లు తెలుస్తోంది. సదరు ఏబీసీడీవో గతంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో పనిచేస్తున్న సమయంలో మహిళా వార్డెన్‌లను వేధించిన కారణంగా నిర్మల్‌కు డిప్యుటేషన్ వేశారు. గత ఏడాది ఆగస్టులో నిజామాబాద్ జిల్లాకు బదిలీపై వచ్చిన ఏబీసీడీవో వేధింపులు మాత్రం ఆగడం లేదు. తనకు అనుకూలంగా ఉన్న వారికి ఒక విధంగా అనుకూలంగా లేని వారికి ఒక విధంగా ఉంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

బిజినెస్ ధమాల్!

(5వ పేజీ తరువాయి)

బోధన్ డివిజన్‌లోని తొమ్మిది మండలాలు, ఓ మున్సిపాలిటీ ఉండగా పదుల సంఖ్యలో బియ్యం దుకాణాలు ఉన్నాయి. మరో వైపు బోధన్ డివిజన్ మహారాష్ట్రకు సరిహద్దున ఉండడంతో ఇక్కడికి రాకపోకలు సాగించే వారు బియ్యం పెద్ద ఎత్తున తీసుకెళ్లేవారు. కేంద్ర ప్రభుత్వం మూడు నెలలకు సరిపడ రేషన్ బియ్యం ఇవ్వడంతో బియ్యం దుకాణాల్లో వ్యాపారం లేక వెలవెలబోతున్నాయి. ఒక్కో షాపులో రోజుకు రెండు నుంచి మూడు క్వింటాళ్ల బియ్యం అమ్మే పరిస్థితి నుండి ఒక బస్తా, రెండు బస్తాలకే పరిమితం కావడం వ్యాపారులను ఆందోళన కలిగిస్తోంది.

బాన్సువాడ కాంగ్రెస్‌లో భగ్గుమన్న విభేదాలు

మంత్రి సమక్షంలోనే పోచారం, ఏనుగు వర్గీయుల తోపులాట

నిజామాబాద్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): బాన్సువాడ కాంగ్రెస్ పార్టీలో నివురుకప్పిన నిప్పులా ఉన్న విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ఆదివారం బాన్సువాడ నియోజకవర్గంలోని చందూర్, మోస్రా మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి హాజరైన కార్యక్రమంలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన ఏనుగు రవీందర్‌రెడ్డి వర్గీయులు తోపులాటకు దిగడం మరోసారి విభేదాలను బహిర్గతం చేసింది. చందూర్ మండల కేంద్రంలో నూతన పంచాయతీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇంచార్జి మంత్రి పాల్గొనగా ఏనుగు రవీందర్‌రెడ్డిని ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాకుండా పోచారం వర్గీయులు అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గత కొన్నిరోజులుగా బాన్సువాడ నియోజకవర్గంలో గ్రూప్ తగాదాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన ఏనుగు రవీందర్‌రెడ్డి నియోజకవర్గంలో తనకంటూ ఒక వర్గంను తయారు చేసుకొని కార్యక్రమాలు నిర్వహిస్తుండగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ నుంచి గెలిచిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ఇరువర్గాల మధ్య గత కొద్దికాలంగా వర్గపోరు నడుస్తుంది. గతంలో అనేక ప్రభుత్వ కార్యక్రమాలలో సైతం పోచారం, ఏనుగు రవీందర్‌రెడ్డి వర్గీయుల మధ్య ఘర్షణలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. నియోజకవర్గ సమీక్ష సమావేశాలు సైతం వేరువేరుగా నిర్వహించిన దాఖలాలు ఉన్నాయి. పార్టీ కష్టకాలంలో ఏనుగు రవీందర్‌రెడ్డి బాన్సువాడ నియోజకవర్గం నుంచి పోటీ చేశారని ఇప్పుడు ఆయనను ప్రభుత్వ కార్యక్రమాలకు రాకుండా అడ్డుపడటం సరికాదని ఆయన వర్గీయులు భగ్గుమంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఇలా బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాల మధ్య పోరు పార్టీకి నష్టం చేకూర్చే అవకాశాలు ఉన్నాయి.

ఏనుగు రవీందర్‌రెడ్డిని అడ్డుకున్న పోచారం వర్గీయులు

చందూర్ మండల కేంద్రంలో నూతన గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవానికి ఇంచార్జి మంత్రితో పాటు వెళ్లేందుకు ప్రయత్నించిన ఏనుగు రవీందర్‌రెడ్డిని పోచారం వర్గీయులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. ఏనుగు రవీందర్‌రెడ్డిని అడ్డుకోవడంతో ఆయన అనుచరులకు, పోచారం అనుచరులకు మధ్య వాగ్వివాదం జరగడంతో ఆ ప్రాంతంలో ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి ఇరువర్గాలను సముదాయించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

పదేళ్లుగా పనిచేస్తున్నా పట్టించుకోవడం లేదు

● మంత్రి సీతక్కతో ఆవేదన వ్యక్తం చేసిన కార్యకర్తలు

మోస్రా, ఆగస్టు3 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీలో గత పదేళ్లుగా పని చేస్తున్నా మమ్మల్ని పట్టించుకోకుండా పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నారని పార్టీ కోసం పని చేసిన వారిని గుర్తించాలని మంత్రి సీతక్కతో బాన్సువాడ నియోజకవర్గం ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం నాయకులు, కార్యకర్తలు వాపోయారు. ఆదివారం మోస్రా, చందూర్ మండల కేంద్రాల్లో పలు కార్యాలయాల ప్రారంభోత్సవానికి మంత్రి వస్తున్నారనే సమాచారంతో మండల కేంద్రం శివారులోని అలీసాగర్ కూడలి నిజామాబాద్, బాన్సువాడ ప్రధాన రహదారిపై మంత్రి కాన్వాయ్‌ని ఆపి మంత్రితో మొరపెట్టుకున్నారు. దీంతో సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానని మంత్రి హామీ ఇవ్వడంతో జై సీతక్క నినాదాలతో స్వాగతం పలికి ప్రారంభోత్సవ కార్యక్రమం వద్దకు వెళ్లారు.

ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు ముందుకు సాగాలి

(5వ పేజీ తరువాయి)

సోలార్ విద్యుత్ ప్లాంట్‌ల ఏర్పాటు వంటి వాటి ద్వారా స్వయం సహాయక మహిళ సంఘాల ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరిట మంజూరు చేస్తూ వారికి భద్రత కల్పిస్తోందని అన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరి ఆర్థిక అభ్యున్నతికి బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఇది వరకు కేవలం నాలుగు మండలాలతో కూడిన బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గంలో పరిపాలన సౌలభ్యం కోసం కొత్తగా మరో ఆరు మండలాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ కేంద్రమైన బాన్సువాడ మున్సిపాలిటీగా రూపాంతరం చెందిందని అన్నారు. కొత్త మండలాలలో సైతం అధికారులు ప్రజలకు అందుబాటులోఉంటూ సమర్థవంతంగా సేవలు అందించేలా ఒకే చోట అన్ని వసతులతో కూడిన మండల కార్యాలయాలను సమీకృత భవన సముదాయాలను నిర్మించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమాలలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం బాస్కర్ రెడ్డి, డీపీఓ శ్రీనివాస్ రావు, పంచాయతీ రాజ్ ఈఈ శంకర్, సంబంధిత శాఖల అధికారులు, మార్కెట్ కమిటీలు, సహకార సంఘాల చైర్మన్‌లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

టీటీసీ పరీక్ష ప్రశాంతం

సుభాష్‌నగర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి):టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ థియరీ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. నగరంలోని ఆదర్శ హిందీ విద్యాలయం, ఎస్ఎస్‌వీపీ పాఠశాలలో నిర్వహించిన ఎడ్యుకేషనల్ సైకలాజి అండ్ స్కూల్ అడ్మినిస్ట్రేషన్ పరీక్షకు 422 మంది హాజరుకాగా 4 గైర్హాజరు అయ్యారు. మెథడ్స్ ఆఫ్ టీచింగ్ పరీక్షకు 422 మంది, మెథడ్స్ ఆఫ్ టీచింగ్ స్పెషల్ పరీక్షకు 422 మంది హాజరైనట్లు డీఈవో అశోక్ తెలిపారు.

రామర్తి గోపి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

సుభాష్‌నగర్, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యమే మహాభాగ్యం అని నుడా చైర్మన్ కేశవేణు అన్నారు. ఆదివారం నగరంలోని శివాజీనగర్ మున్నూరుకాపు సంఘం కళ్యాణమండపంలో యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామర్తి గోపి ఆర్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నుడా చైర్మన్ కేశవేణు హాజరై మాట్లాడారు. ఆరోగ్యంగా ఉంటేనే మనిషి ఏ పనిలోనైనా విజయం సాధిస్తారని అన్నారు. ఆరోగ్యానికి మించిన సంపద లేదన్నారు. ఆర్ఆర్‌చౌరస్తా, శివాజీనగర్, చంద్రనగర్, రోటరీనగర్ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన రామర్తి గోపిని అభినందించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం నిర్వాహకులు రామర్తి గోపి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరానికి ప్రజలు వందలాది మంది వచ్చి చికిత్సలు చేయించుకున్నారని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. వైద్య శిబిరానికి స్పెషలిస్ట్ డాక్టర్లు జనరల్ ఫిజిషియన్ విశ్వతేజ్, గుండె వైద్య నిపుణులు రవికి రణ్, ఆర్థోపెడిక్ సర్జన్ హర్షవర్ధన్‌గౌడ్, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ రాహుల్, ప్రసూతి వైద్య నిపుణులు శైలజా, పీడియాట్రిక్ డాక్టర్ అశ్విన్, దంత వైద్య నిపుణులు శిరీష రోగులకు వైద్య చికిత్స జరిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరదబట్టు వేణురాజ్, రామర్తి గంగాధర్, ఆదె శ్రీను, గాండ్ల లింగం, అవిన్, విక్కీయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.220	రూ.270	రూ. 290
వెన్‌కాబ్(కిలో)	: రూ.230	రూ.280	రూ. 300

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.1,00,100	రూ.92,400	రూ.1185

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : మహావతార్ నరసింహా (10.10)
: కింగ్డమ్ (1.00, 4.15, 7.30, 10.45)
స్క్రీన్-2 : కింగ్డమ్ (10.40)
: సర్ మేడమ్ (1.55)
: మహావతార్ నర్సింహా (4.50, 7.40, 10.30)
స్క్రీన్-3 : సన్నాఫ్ సర్దార్-2 (హిందీ) (10.00, 4.30, 10.35)
: హరిహర వీరమల్లు (1.10)
: సర్ మేడమ్ (7.40)
స్క్రీన్-4 : సైయ్యారా (హిందీ) (10.20, 4.30, 10.40)
: దడక్-2 (హిందీ) (1.30, 7.40)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : కింగ్డమ్ (1.30, 4.30, 7.30)
: సన్నాఫ్ సర్దార్-2 (హిందీ) (10.30)
స్క్రీన్-2 : సర్ మేడమ్ (11.00)
: సన్నాఫ్ సర్దార్-2 (హిందీ) (1.40)
: హరిహర వీరమల్లు (4.35, 10.30)
: సయ్యారా (హిందీ) (7.30)
స్క్రీన్-3 : మహావతార్ నరసింహా (11.00, 1.40, 7.30, 10.30)

దేవి : మహావతార నరసింహా (3డి తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : హరిహర వీరమల్లు (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : సర్ మేడమ్ (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహాల్: కింగ్డమ్ (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్